
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 19-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రభుత్వ బడుల రూపురేకలు మార్చే దిశగా కోమటి రెడ్డి అడుగులు



- ప్రభుత్వ విద్యాలయాలలో మెరుగైన మౌలిక సదుపాయాలకు శ్రీకారం.
- 119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని విధంగా ప్రణాళికలు.
- టెన్త్ లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 25 లక్షల నగదు.
- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరున కస్తూరిబా హంగులు..
- కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించిన మౌలిక సదుపాయాలను
- రేపు ప్రారంభించనున్న రాజ్ గోపాల్ రెడ్డి



# తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పిట్లంలో బంద్

## బందుకు సహకరించిన అన్ని పార్టీల నాయకులకు ధన్యవాదాలు

## కామారెడ్డి జిల్లా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు కుమ్మరి యాదగిరి

**పిట్లం క్రైమ్ మిర్రర్:** బీసీలకు 42% రిజర్వేషన్ సాధన డిమాండ్ కొరకు తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం పిట్లం మండల వ్యాప్తంగా బంద్ ను నిర్వహించారు.ఈ బంద్ కు ప్రజలు,రాజకీయ పార్టీలు,విద్యార్థి సంఘాలు,ఉద్యోగ సంఘాలు,రైతు సంఘాలు,వ్యాపార వేత్తలు,ఆటో-టాక్సీ యూనియన్లు,మహిళా సంఘాలు,సామాజిక సంస్థలు సహా ప్రతి వర్గం అండగా నిలవడం బీసీ ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందనీ బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి యాదగిరి అన్నారు.పిట్లం బీసీ జేఏసీ చైర్మన్ జంగం ధర్మవీర్ మాట్లాడుతూ....ఈ బంద్ విజయవంతం కావడం బీసీ సమాజ ఐక్యతకు ప్రతీక,ప్రజల మద్దతు మాకు మరింత బలం ఇచ్చింది.ఈ ఉద్యమం

మిగతా 2లో




# బీసీ బంద్ సక్సెస్

## జిల్లావ్యాప్తంగా ర్యాలీలు ధర్నాలు

- ముందస్తుగానే ప్రైవేట్ విద్యాసంస్థల సెలవు
- సర్కారు పాఠశాలలు, కళాశాలలో తరగతుల బహిష్కరణ
- బీసీ సంఘాల ఆందోళనకు సర్వత్రా మద్దతు
- ఆందోళనలో కాంగ్రెస్, బీఆర్ఎస్, వామపక్ష పార్టీలు
- జిల్లాలో పోలీసుల భారీ బందోబస్తు

2లో

బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ బంద్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా ముగిసింది. బీసీ సంఘాల బందుకు మద్దతుగా రాజకీయ, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలన్నీ మద్దతు పలికాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వివిధ పార్టీలు వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించాయి.



## ద్వంద వైఖరి అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరి అవలంబించడం సిగ్గుచేటని, బీసీ రిజర్వేషన్ విషయంలో ఇరు ప్రభుత్వాలు నువ్వే దొంగ అంటే! నువ్వే దొంగ అనే విధంగా వ్యవహరిస్తున్నాయని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్ ప్రభుత్వాలను విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో బీసీలకు స్థానిక ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తలపెట్టిన, బీసీ బందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అమలుకాని హామీని ఇచ్చి, బీసీలను మభ్య చూపెడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్ సభలో కొట్లాడి, బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలను దృష్టిలో ఉంచుకొని, మీమెంతో మాకంత రిజర్వేషన్ కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దంటు జగన్, బీసీ సంఘం మండల అధ్యక్షులు పందుల రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలు గౌడ్, జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, ప్యాక్స్ ఛైర్మన్ పందుల యాదయ్య గౌడ్, నాయకులు నల్ల యాదయ్య, మారగోని వెంకటయ్య, యువ నాయకులు వల్లంల సంతోష్ యాదవ్, చెరుకు శ్రీరామ్, గంట రవి, ఏర్పుల అంజయ్య, యాదయ్య, శేఖర్, బీసీ సంఘం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పిట్లంలో బంద్

కేవలం రిజర్వేషన్ల కోసం మాత్రమే కాదు,ఇది సామాజిక న్యాయం కోసం,బీసీల భవిష్యత్తు కోసం,దేశ అభివృద్ధిలో సమాన భాగస్వామ్యం కోసం చేస్తున్న పోరాటం.42% రిజర్వేషన్ సాధించే వరకు ఈ పోరాటం ఆగదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్యా ఉద్యోగ రంగాల్లో రాజ్యాంగ బద్ధంగా,మేమెంతో మాకు అంత (బీసీ జనాభా)అనే నినాదంతో 42% రిజర్వేషన్ ఎట్టి పరిస్థితిలో అమలు చేయవలసిందే అని తెలియచేస్తున్నమని,ఒకవేళ ఇలానే చట్ట బంధంగా రిజర్వేషన్ అమలు చేయకుండా కాలాయపన చేస్తూ బీసీలను అనగా దో దోక్కాలని చూస్తే రాబోయే రోజుల్లో ఈ ఉద్యమం మరింత ఉధృతంగా సాగుతుందని,తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ తరపున తెలియచేస్తున్నమని అన్నారు.మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలు,సంఘాలు,నాయకులు, మీడియా ప్రతినిధులు మరియు అందరికీ బిసి జేఏసీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను గమనించి,బీసీల హక్కులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని మేము పున ర్ఘాటిస్తున్నాము,బీసీల హక్కు సాధనలో ప్రతి ఒక్కరూ కలసి ముందుకు రావాలని కోరుతున్నాము.బీసీల ఐక్యతే మన బలం ా 42% రిజర్వేషన్ మన హక్కు,మన గౌరవం అని అన్నారు.

# బీసీ బంద్ సక్సెస్

ముందస్తుగానే ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తరగతులు బహిష్కరించారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డిపోల నుంచి బస్సులు కదలలేదు. దీంతో సిరిసిల్ల, వేములవాడ బస్ స్టేషన్లు వెలవెలబోయాయి. జిల్లాలోని సిరిసిల్ల. వేములవాడ పట్టణాలతో పాటు ముస్తాబాద్, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండల కేంద్రాల్లో వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు మూసివేశారు. సిరిసిల్ల, వేములవాడలో సినిమాహాళ్లతో పాటు దుకాణాలు మూసివేయడంతో రద్దీ ప్రాంతాలు వెలవెలబోయాయి.

### ర్యాలీలు.. ధర్నాలు

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బందులో భాగంగా బీసీ సంఘాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ నాయకులు ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. సిరిసిల్లలో కాంగ్రెస్, బీసీ సంఘాలు ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించి మద్దతు ప్రకటించారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డిపోల ఎదుట కాంగ్రెస్, సీపీఎం ఇతర పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. వేములవాడ డిపో ఎదుట ధర్నాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. సిరిసిల్లలో బీసీ




సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాండ్లుతో పాటు పలువురు బీసీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు ఆకునూరు బాలరాజు, గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, యేల్లె లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాస్, గోనె ఎల్లప్ప, గోలి వెంకటరమణ, బొప్ప దేవయ్య ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ బైక్ ర్యాలీలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీసీ సెల్ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్, టెక్స్టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, వెంగళ శ్రీనివాస్, మ్యాన రవిలు పాల్గొన్నారు. సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదుట సీపీఎం ధర్నాలో జిల్లా కార్యదర్శి మూషం రమేష్, రమణ, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. ముస్తాబాద్‌లో బీసీ జేఏసీ వంటావార్పు నిర్వహించారు. తంగళ్ళపల్లి, వేములవాడలో ఇతర మండలాల్లో ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు.

## ప్రభుత్వ బడుల రూపురేకలు మార్చే దిశగా కోమటిరెడ్డి అడుగులు.

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): విద్యావైద్యం తనకు రెండు కళ్ళ లాంటివని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి.. విద్య అనేది గొప్ప ఆయుధమని, ఒక మనిషి జీవనశైలిని మార్చగలిగేది చదువు మాత్రమేనని, ఒక పేదవాడి కొడుకును డబ్బున్న వాడిగా, ఒక గుమస్తా కొడుకుని కలెక్టర్ గా చేసేది చదువు మాత్రమేనని, నమ్మిన వ్యక్తిగా నాణ్యమైన విద్యను తన నియోజకవర్గ భవిష్యత్తు తరాలకు అందించాలన్న, ఆలోచనలో నుండి పుట్టినదే ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వం విద్యను ప్రోత్సహించడానికి, 2024-25 విద్యా సంవత్సరంలో, ప్రభుత్వ బడులలో పదవ తరగతి చదివి మొదటి స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరున 25 లక్షల నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను ఆయన అందజేశారు. మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. దాంట్లో భాగంగానే గత సంవత్సరం డిసెంబర్ లో, మర్రిగూడ మండలం పర్యటనకు వచ్చిన రాజగోపాల్ రెడ్డి, కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించారు. చిన్న చిన్న ఇరుకు ఇరుకు గదులలో విద్యార్థినులు ఉంటున్నారని, గ్రహించిన గౌరవ మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి, అత్యవసరమైన మౌలిక సదుపాయాల కల్పన త్వరగా పూర్తి చేస్తానని మాట ఇచ్చారు. 12 జూలై 2025న తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న సందర్భంలో, మరొకమారు కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. తరగతి గదులు, హాస్టల్ రూమ్స్, బాత్రూంలు, టాయిలెట్స్ సరిపడా లేక ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... మరుసటి రోజే తన వ్యక్తిగత ఇంజనీర్ల బృందాన్ని, కస్తూర్బా విద్యాలయానికి పంపించి, కావలసిన మౌలిక వసతుల నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు. మరుసటి రోజు నుంచే కస్తూరిబా బాలికల పాఠశాలలో, మౌలిక వసతుల నిర్మాణాలకు ఆయన శ్రీకారం చుట్టారు.. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కోటి 50 కోట్ల



రూపాయలతో, మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల రూపు రేఖలని మార్చివేశారు. కస్తూరిబా పాఠశాలలో, 9వ తరగతి అదనపు తరగతి గదుల నిర్మాణం, 36 నూతన బాత్రూంల నిర్మాణం, పాత బాత్రూంల ఆధునీకరణ, ప్రహరీ గోడ నిర్మాణం, అదనంగా రెండు ఎకరాల ఆటస్థలం, 1.5 లక్షల లీటర్ల సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం, 60 వేల లీటర్ల ఇంకుడు గుంత నిర్మాణం, 10వేల లీటర్ల వాటర్ ట్యాంక్ ఏర్పాటు, నూతన బోర్, 300 లీటర్ల గీజర్ ఏర్పాటు, వాష్ ఏరియా నిర్మాణం, న్యాప్కిన్ ఇన్సినరేటర్ ఏర్పాటు, ఇన్వర్టర్ ఏర్పాటు, 326 మంది విద్యార్థులకు నూతన బెడ్స్, దోమలు రాకుండా యూపీవీసీ విండోస్ మెష్ లు, వంట గదిలోకి డైరెక్ట్ గా మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్, కొత్త డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటు, పాఠశాల ఆవరణలో ఫ్లడ్లైట్ల ఏర్పాటు, సెక్యూరిటీ రూమ్ నిర్మాణం, కేజీబీవీలో కల్పించిన ఈ మౌలిక సదుపాయాలను, 19 వ తేది ఆదివారం రోజున 10:30 గంటలకు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభిచనున్నారు.. విద్యతోనే మనిషి జీవనశైలి మారుతుందని, గట్టిగా నమ్మిన రాజగోపాల్ రెడ్డి, తన నియోజకవర్గంలో ఉన్న అట్టడుగు వర్గాలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి, ఇప్పటికే పలుమార్లు విద్యాశాఖ పైన సమీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ బడుల ఆధునీకరణకు ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి ఒకవైపు ప్రోత్సాహకాలు అందిస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. 119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని విధంగా, మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మారనున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి, ప్రజలు నిరాజనాలు పడుతున్నారు.

# వలిగొండ లో బీసీ బంద్ విజయవంతం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త బంధు కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన బందు కార్యక్రమం పోట పోటిగా విజయవంతం చేయడం కోసం ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించడంతో,ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం జరిగింది.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ సిపిఎం బీఎస్పీ ఒకవైపు ఉండగా మరొకవైపు బిజెపి ఇరువర్గాలు విడివిడిగా కార్యక్రమాలు చేస్తూ రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు.దీనితో రహదారి పైన చాలా దూరం వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. దీనితో వాహనదారులు ఇబ్బంది పడ్డారు,ఇరు వర్గాల మధ్య డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో రాస్తారోకో రసాభాసగా మారింది. ఇది గమనించిన స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ జోక్యం చేసుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి కాంగ్రెస్ నాయకులు నూతి రమేష్,కంకల కిష్టయ్య,చెరుకు శివయ్య,పాశం సత్తిరెడ్డి, బోళ్లశ్రీనివాస్,కాసుల వెంకన్న కొండూరు భాస్కర్,సిపిఎం నాయకులు సిర్పంగి స్వామి మద్దెల రాజయ్య తుర్కపల్లి సురేందర్ సిపిఐ నాయకులు ఎలగందుల అంజయ్య పోలె పాక యాదయ్య సాయికుమార్ బి ఎస్ పి నాయకులు సుక్క శ్రీకాంత్ గుండు కృష్ణ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెర్ల రామచందర్,బిజెపి నాయకులు బోళ్ల సుదర్శన్,బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.





# గీత కార్మికుల హక్కులకై ఉద్యమాలను ఉధృతం చేద్దాం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** కల్లుగీత కార్మిక సంఘం 4 వ రాష్ట్ర మహాసభలు పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.దమొదటిరోజు వేలాదిమంది గీత కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ,2 రోజులు ప్రతినిధుల సభ నిర్వహిస్తామని దీనికి రాష్ట్ర వ్యాప్తంగా హాజరవుతారని వీటిని జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో లక్ష్మీ గణేష్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర కమిటీ సభ్యు లు మద్దెల రాజయ్య అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొనిప్రసంగించారు.స్వయం పోషకంగా బతుకుతున్న లక్షలాదిమంది గీత కార్మికుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రణాళిక రూపొందించలేదని వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలని అన్నారు. వృత్తిలో ఉపాధి మెరుగుపడాలంటే చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని అందుకు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వీటి అమలుకు బలమైన ఉద్యమాలు నిర్మించేందుకు రాష్ట్ర మహాసభలలో రూపకల్పన చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకుపెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని అన్నారు. ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా 12 కోట్ల 60 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి ఆర్థిక, సామాజిక, సంస్కృతిక రంగాలలో అభివృద్ధి సాధించేందుకు తగిన ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాగిరి కృష్ణయ్య, బోలగాని జయరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, పల్సం స్వామి, పబ్బతి మల్లేశం రేకల లక్ష్మీనారాయణ జువగాని శ్రీకాంత్ తూర్పునూరి శంకరయ్య మద్దెల మారయ్య పల్చ మచ్చ గిరి మల్లేశం నారగోని అశోక్ లోడే మల్లేశం మెరుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందు విజయవంతం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి వలిగొండ మండల కేంద్రంలోనీ రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ బందు కార్యక్రమంలో పాల్గొని బీసీ రిజర్వేషన్ బిల్లు 42 శాతంకు మద్దతు ప్రకటిస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినచో మా యొక్క బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ కు అఖిల పక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు.



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి లో బీసీ మద్దతుకు అఖిలపక్ష పార్టీల సంపూర్ణ మద్దతు కల్పించారు దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్ కోసం పెద్ద కాపర్తి గ్రామంలోని అఖిలపక్షం ఆధ్వర్యంలో రిజర్వేషన్లపై పెద్దకాపర్తి గ్రామ విద్యాసంస్థలను అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ బంద్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీ నాయకులు నీలకంఠం లింగస్వామి చేకూరి గణేష్ ఆవుల జానయ్య బుంగపట్ల తిమ్మయ్య ఏర్పుల వెంకన్న ఓర్సు సైదులు సిలివేరు నరసింహ నూతి తీర్మలేశ్ మోర రాములు పున్న విష్ణు బాలగోని శేఖర్ మునుకుంట్ల మహేష్దతదితరులు పాల్గొనారు

# పెద్దకొడప్గల్ మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్

**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్:** బిసిలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేద్దామని విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాశీనాథ్ దేశాయ్ అన్నారు.శనివారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా,బంద్ కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ సాధన కోసం ఎలాగైతే అన్ని వర్గాలు ఏకమై తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో అదేవిధంగా బిసి రిజర్వేషన్లను కూడా సాధించు కుందమని ఆయన పిలుపునిచ్చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసన సభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపడం జరిగిందని తెలిపారు.కేంద్రం కూడా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని,ఇది తెలంగాణలో బీసీలందరి కోరిక అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్,మల్లప్ప పటేల్,శ్యామప్ప,మొగలా గౌడ్,ఇందిరమ్మ,అహ్మద్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్ దేశాయ్,బీజేపీ మండల అధ్యక్షులు సుభాష్,ఉపాధ్యక్షులు ప్రేమ్ సింగ్,నాయకులు తానాజీ,రమేష్,మల్లికార్జున యాదవ్,బోడి రాజు,కుమార్ సింగ్,దేవి సింగ్,రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.







## బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** బి సి లు రిజర్వేషన్ విషయం లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో జరిపే బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతూ నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు.బంద్ కు మద్దతు తెలిపే బిజెపి నేతలు గవర్నర్ చే సంతకం చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి ,పామనుగుళ్ళ అచ్చాలు,ఐతరాజు నర్సింహా, శీలా రాజయ్య,యాదయ్య, మెట్టు పరమేష్,అక్కెనపల్లి నాగయ్య, మాదరబోయిన వెంకన్న, కోనేటి రాములు, పాలమాకుల అర్జున్,రూపని ఇద్దయ్య,రుద్రరపు పార్వతమ్మ, రమాదేవి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి నాయకుల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పై నిరసన కార్యక్రమం

**బిచ్కుంద క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ చౌరస్తా వద్ద తెలంగాణ జాగృతి నాయకులు శనివారం 42 శాతం బిసి రిజర్వేషన్ కొరకు నిరసన కార్యక్రమం తెలియజేసి దుకాణాలను బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు.అధిక జన సంఖ్య ఉన్న బీసీలకు రిజర్వేషన్ కల్పించడంపై ప్రభుత్వాలు మొండి వైగిరి మానుకోవాలన్నారు.రిజర్వేషన్ కల్పించకుంటే జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ మొత్తం రాస్తారోకోలు,ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజశేఖర్,రాష్ట్ర నాయకులు ఉడుత వార్ సురేష్ గౌడ్, బాల్రాజ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్,ఆదిల్,రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ(ఎం) ప్లే కార్డులతో నిరసన

**బీసీలకు 42% బీసీలకు రిజర్వేషన్లపై పార్లమెంట్ లో చట్టం చేయాలి:**

**సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్డ్ లో తేవాలని శనివారం నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం, మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ నాంపల్లి బస్టాండు నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ బీసీలకు42% రిజర్వేషన్ రాకుండా బిజెపి అడ్డుకుంటుందని,అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని ఆరు నెలలైనా కేంద్రం స్పందించలేదని, రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ను ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో 9ని విడుదల చేసిందన్నారు. ఆ జీవో పై హైకోర్టు స్టే విధించిందని, ఆ స్టేను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్ ను తిరస్కరించిందని, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత బిజెపి పార్టీ పైనే ఉందని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల నాంపల్లి కేంద్రంలో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా ప్రభుత్వ కార్యాలయాలు మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, అందుగుల రాములు, కొమ్ము ముఖేష్, పెరుమండ్ల రాజు, సైదులు, వెంకటయ్య, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకు అంతే వాటా కావాలి..

**నవాబ్ పేట్ బీసీ జేఏసీ నాయకులు..**

**రాజకీయ పార్టీల నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం..**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మేమెంతో మాకు అంతే వాటా కావాల్సిందేనని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన్న బీసీ బంద్ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి బందయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,బీసీ సెల్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు చంద్రకాంత్,సార జగన్,బీసీ జేఏసీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.ముందుగా మహనీయులు విగ్రహాలకు పూల మాల వేసి బీసీలా ఐక్యత వర్ధిలాలి అని నిరసన వ్యక్తం చేశారు.వ్యాపారాలు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి బిసి బంద్ కు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ ముఖ్య నాయకులు నవాబ్ పేట్ బీసీ ప్రజలు ఇచ్చిన అండదండలతో బీసీ బంద్‌ను విజయవంతం చేయగలిగాం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఈ పోరాటం ఆగదని చెప్పారు.ఇది కేవలం ఒక రోజు బంద్ కాదు బీసీల భవిష్యత్తు కోసం మొదలైన దీర్ఘమైన ఉద్యమం అని తెలిపారు.భారతదేశం సర్వమత సమ్మేళనం.అలాంటి భారతదేశంలో రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలంటే రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.దేశంలో ఉండే విభిన్న జాతులకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే రిజర్వేషన్ అవసరమని వారు తెలిపారు.బీసీ బంద్ అనేది కేవలం ఒక రోజుది కాదని బీసీల భవిష్యత్తు కోసం మొదలైన దీర్ఘమైన ఉద్యమని నవాబ్ పేట్ బీసీ జేఏసీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు,వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులు స్వాధీనం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** అక్రమంగా నిల్వ ఉంచిన దీపావళి టపాసులను మంగపేట పోలీసులు శుక్రవారం రైడ్ చేసి స్వాధీనం చేసుకున్నారు.ఘటన పై పోలీసులు కేసు నమోదు చేశారు.మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన తాటిపల్లి రాజేందర్ అనే వ్యక్తి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా చిలకలూరిపేట నుండి తక్కువ ధరకు దీపావళి టపాసులు కొనుగోలు చేసి తన ఇంటిలో అక్రమంగా నిల్వచేసిన రూ,1,89,265 విలువ గల టపాసులను రైడ్ చేసి స్వాధీనం చేసుకుని తాటిపల్లి రాజేందర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో అనుమతి లేకుండా టపాసులు అమ్మిన, అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసులు అమ్మే వర్తకులు తప్పనిసరిగా అగ్నిమాపక, గ్రామ పంచాయితీ, పోలీసుల అనుమతి తీసుకొని షాపుల వద్ద తగిన భద్రత ఏర్పాట్లు చేసుకొని షాపులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# బీసీ బంద్ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

కూనూరు సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** 42% బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం ఈరోజు బీసీ బంద్ ను ఘనవిజయవంతం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు, యువత అందరికీ తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.బీసీల హక్కుల కోసం, మన వర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అప్రతిహతంగా స్పందించి బంద్‌ను విజయవంతం చేశారు. ఇది బీసీ సమాజ ఏకతకు ప్రతీకగా నిలిచింది.బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, 42% బీసీ రిజర్వేషన్లు, ఆర్థిక హక్కులు, విద్యా అవకాశాల పరిరక్షణకు స్పష్టమైన విధాన నిర్ణయాలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.ఈ విజయవంతమైన బంద్‌లో భాగమైన ప్రతి ఒక్కరికి మరోసారి ధన్యవాదాలు. బీసీ సమాజ ఐక్యతతో భవిష్యత్తులో కూడా మన హక్కుల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము.

# వెల్వర్తిలో బీసీ నాయకుల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు చేయాలని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక పిలుపుమేరకు మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు నైతికంగా మద్దతు తెలియజేశారు. రాష్ట్ర బందులో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల సెంటర్ ప్రాథమిక హరిజనవాడ పాఠశాలలు బందు పాటించాలని ప్రధానోపాధ్యాయులకు మెమోరండం అందజేస్తూ బందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి, కలుకూరి చంద్రయ్య, చెవ్వ వెంకటేశం, నానమాల ఉప్పలయ్య, గుండు శేఖర్, పరకాల ముత్యాలు, బత్తెపు శేఖర్, చెముడాల నర్సింగ్, బత్తపు అంజయ్య, మల్లం కిష్టయ్య, పిట్టల కుమార్, మల్లం నరేష్, గుర్రాల రాములు, గుణగంటి రాములు, మారబోయిన పరశురాములు, కలుకూరి శంకరయ్య, బైరు సైదులు, ఎడవల్లి నరసింహ, బత్తెపు శ్రీను, పరకాల దశరథ, వెంకటేశం, మహేష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.







# విజయవంతంగా బిసి బంద్ శేరిలింగంపల్లి అధ్యక్షులు - వల్లెపు మాధవరావు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ చిరాకు ఇంటర్నేషనల్ స్కూల్ నుండి ర్యాలీగా కొత్తగూడ సిగ్నల్ వరకు బీసీ నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. కార్యక్రమాన్ని ఉద్దేశించి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వల్లేపు మాధవరావు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వము గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 42% రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. రిజర్వేషన్ అమలు కాకుండా గవర్నర్ మరియు రాష్ట్రపతి సహకరించాలని మరియు కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని గౌరవ పెద్దలు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈరోజు రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా తెరిచి ఉన్న షాపులను షట్టర్లు ను షాపులను బందు చేయించడం జరిగింది అని అన్నారు. బీసీలను అణిచివేత గురిచేయాలని ఓట్ల మిషన్గా బీసీలను అన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని అన్ని రాజకీయ పార్టీల మద్దతు బీసీలకు ఉండాలని. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలోపు బీసీ రిజర్వేషన్ అమలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు సహకరించి. కోర్టులో న్యాయం



జరిగే విధంగా జడ్జిమెంట్ ఉండాలని మాధవరావు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్. బీసీ సంఘం సీనియర్ నాయకులు శివకుమార్. సీనియర్ నాయకుడు తిరుపతి యాదవ్ .హాఫీజ్ పెట్ బీసీ సంఘం అధ్యక్షులు నాయుడు. కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్. ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్.దుర్గారావు, శ్రీనివాసరావు. కొండల్ రావు. గోవింద్. నారాయణ మాధవరావు వెంకటేశ్వర్లు. ఖాదర్. మహమ్మద్ . వీరన్న. వేణు .రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిసి జెఎసి చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్, సీపీఐ, సిపిఎం బిఆర్ఎస్, బిసి మరియు ప్రజా సంఘాల మద్దతు



- హైదరాబాద్ బీజాపూర్ హైవే దిగ్బంధం
- చేవెళ్ల మండల కేంద్రంలో లో బంద్ విజయవంతం
- బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి
- సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్)అక్టోబర్ 18:** ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి మట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో మిగతా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ %బీఖీ×ఔ% జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ బిటిసి మండల నాయకుడు రామచందర్ పాపయ్య పెంటయ్య మండల మహిళా సమాఖ్య నాయకురాలు లలిత జయమ్మ వెంకటమ్మ స్వరూప చంద్రకళ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

# బీసీల న్యాయమైన డిమాండ్ అందరూ సహకరించాలి

**డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్**



**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మద్దిరాల మండల కేంద్రంలో బీసీల బందుకు కాంగ్రెస్ పార్టీ పరంగా మద్దతు ప్రకటించి బందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో తేవాలని అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ర్యాలీని నిర్వహించి రోడ్డు నిరసన చేసినారు. ఈ సందర్భంగా మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అవిల మల్లు యాదవ్ మాట్లాడుతూ బీసీలకు42% రిజర్వేషన్ రాకుండా బిజెపి అడ్డుకుంటుందని,అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని ఆరు నెలలైనా కేంద్రం స్పందించలేదని, రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ను ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో 9ని విడుదల చేసిందన్నారు. ఆ జీవో పై హైకోర్టు స్టే విధించిందని, ఆ స్టేను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్ ను తిరస్కరించిందని, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత బిజెపి పార్టీ పైనే ఉందని ఆయన డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా ప్రభుత్వ కార్యాలయాలు మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తీగల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేష్, రెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య, వల్లపు రమేష్, బొబ్బిలి వెంకన్న, కొమ్ము అంజయ్య, మండలంలోని బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కేవలం నిరసన కాదు, ఆత్మగౌరవ పోరాటం

**బిసిల జస్టిస్ బంద్‌కు బిజెపి సంపూర్ణ మద్దతు:**

**డా. వెన్న ఈశ్వరప్ప**




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** బిసిలకు న్యాయం జరగాలని బిసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ లో భాగంగా శంకర్‌పల్లి మండల మోకిల గ్రామంలో బంద్ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ, స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్నఈశ్వరప్ప నిరసన తెలియజేశారు. డా. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ బీసీలు పోరాడుతున్నది, కేవలం రిజర్వేషన్ల కోసం కాదు, ఆత్మగౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నాం. భారత రాజ్యాంగం ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో 60% పైగా జనాభా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి, రిజర్వేషన్లు ఇస్తామని, కొన్ని శక్తుల ద్వారా కోర్టుకు వెళ్లి, బీసీల హక్కులను కాలరాశారు. కోర్టు స్టే తీసుకురావడం అనేది బీసీల భవిష్యత్తును అంధకారం చేయడమే. ఇది సామాజిక న్యాయానికి విఘాతం. బీసీల రిజర్వేషన్ పై స్టే వచ్చినప్పుడు, దీనిని నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వైఫల్యమైంది? ప్రభుత్వం ఈ విషయంలో చిత్తశుద్ధి చూపాలి. లేదంటే, ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు లీలావతి బయ్యనంద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ కన్నా, చేవెళ్ళ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటయ్య, బీర్ల నర్సింహ, యాదయ్య, రాజాచంద్ర, కృష్ణ, షణ్ముఖేష్, రాజేష్, కరుణాకర్, వెంకటేష్, సంతోష్ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

- **మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలు.**
- **42% రిజర్వేషన్ పొందే వరకు ఉద్యమిస్తాం అంటున్న బీసీ నాయకులు..**
- **మేమెంత...? మాకెంత...? అంటు నినాదాలు.**
- **ధమాషా పద్ధతిన రిజర్వేషన్లు ప్రకటించాలి.**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** 42 శాతం రిజర్వేషన్లకై బీసీ నాయకులు చేస్తున్న రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందున ఆర్ కృష్ణయ్య మరియు బిసి నాయకులు ఒకరోజు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు శంకర్పల్లి మండలం లో అన్ని రాజకీయ పార్టీల సహకారంతో బందు విజయవంతం అయ్యింది. దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బందుకు మద్దతు తెలిపారు.ఇదే స్ఫూర్తితో 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమిస్తాము అని బీసీ నాయకులు గొంతెత్తి చాటారు. దామాషా పద్ధతిన మేము ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాలి అని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ పెంచితే అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా పోరాడి బీసీ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాము అని రిజర్వేషన్ సాధించే వరకు ఈ ఉద్యమాన్ని ఆపమని బీసీ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.



## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుంది : చిగిరింత నరసింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల విడుదల చేసిన జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ చౌరస్తాలో బీసీ సంఘాలు నిర్వహించిన ర్యాలీలలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే విధించడం బాధకరమని ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయం కోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, రవి గౌడ్, బొల్లపల్లి కుమార్, సూర్యగంటి విజయ్, పెద్దబావి బాబు, నయనా చారి, జెల్ల రమేశ్ గౌడ్, తిరుమల్, గిరి ముదిరాజ్, శివ కుమార్, కృష్ణ రెడ్డి, బంగారి మురళి మోహన్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజియా టెక్స్‌టైల్ గార్మెంట్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి ఉపాధి



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రజియా టెక్స్‌టైల్ గార్మెంట్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వర్క్ వచ్చిన మహిళలకు ఉపాధిని కల్పించుటకు వారికి తగిన ఉద్యోగ అవకాశం ఇవ్వడం జరుగుతుందని రజియా టెక్స్‌టైల్ గార్మెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ రజియా తెలిపారు. వారి నైపుణ్యతను బట్టి వారికి వేతనం కూడ ప్రతినెల అందించుటం జరుగుతుందని తెలిపారు.కుట్టు మిషన్ వర్క్ వచ్చిన మహిళలందరికీ ఎక్కడికో వెళ్లకుండా మా రజయా టెక్స్‌టైల్ గార్మెంట్ వారిని సంప్రదిస్తే వెంటనే వారికి ఉపాది అవకాశాలు కల్పించబడుతుందని తెలిపారు.వివరాలకు ఈ నెల 18న ఖమ్మం నగరంలోని పాతమున్సిపల్ ఆఫస్ వద్దకు ఉదయం 10 గంటలకు తమ ఆదార్ కార్డు పాస్ ఫోటో తో సంప్రదించగలరు. ఫోన్ నెం 9494366520-,9985303422, హలీమా 7702389570 సబినా 9885960744 అజ్ర 9182356880 సలీమా 9177566570 రజియా 630368 7665 జాస్మిన్ 9666149513 అనిత ను సంప్రదించగలరు.

# ప్రశాంతంగా ముగిసిన బీసీ బంద్

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్
- సంపూర్ణ మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ బీసీ బంద్ సందర్భంగా పెగడపల్లి మండలం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకుల సంపూర్ణ మద్దతుతో ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. మండలంలో ప్రైవేటు వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి స్థానిక సంస్థలలో ఎన్నికలు నిర్వహించే సందర్భంలో బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో రిజర్వేషన్లు ఆగిపోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, ఓసి లకు వారి జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఎలా ఉన్నాయో మా బీసీ జనాభా ప్రకారం మా రిజర్వేషన్లు మాకు కల్పించి, సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్ల ప్రక్రియను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి, గవర్నర్ ఆమోదం తెలిపి మా 42 శాతం రిజర్వేషన్లు మాకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ కోసం ఉద్యమం చేసి తెలంగాణ సాధించుకున్నాము. బీసీ రిజర్వేషన్ల కోసం అదేవిధంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు గర్వంద శేఖర్ గౌడ్, చింతం తిరుపతి, ముల్క రాజేశం, గంగుల కొమురెల్లి, తోట మల్లేశం, పుల్కం జలపతి, చింతకింది కిషోర్ కుమార్ ,సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఓరు గల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, ఇస్లావత్ రవి నాయక్, చాట్ల విజయభాస్కర్, కడారి తిరుపతి, సింగసాని స్వామి, పూసాల తిరుపతి, చెట్ల కిషన్, నీరటి రాజేందర్, దీకొండ మహేందర్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మర్రిపల్లి సత్యం, కడారి జనార్దన్, చింతకింది అనసూర్య, తిరుమణి రమణారెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, బీసీ నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లల బస్ డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి- డీఎస్పీ కె.శివరాం రెడ్డి

- నల్గొండ సబ్ డివిజన్, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లతో అవగాహన సదస్సు



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి, నల్గొండ సబ్ డివిజన్ లోని అన్ని ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లతో, అవగాహన సదస్సును హెడ్ క్వార్టర్స్ లోని %ఙజ% నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కె శివరాం రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు గుర్తు చేస్తూ, ఈ ప్రమాదాలలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనలు మనందరినీ కలిచి వేశాయని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల భద్రత కు సంబంధించి స్కూలు యాజమాన్యం, డ్రైవర్ల ఎంపికలో సరైన రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సీనియార్టీ ఉన్న డ్రైవర్లను, హెవీ లైసెన్స్ తో పాటు, బ్యాడ్జ్ ఉన్న వారిని నియమించాలని, డ్రైవర్ తో పాటు బస్సులో ఒకరు కేర్ టేకర్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. తప్పని సరిగా బస్ కు డాష్ బోర్డు కెమెరా ఏర్పాటు చేసుకోవడం ద్వారా, ఏదేని ప్రమాదం జరిగితే ఎవిడెన్స్ లాగా పనికి వస్తుందని సూచించారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని, యూనిఫామ్ ధరిస్తూ సమయ పాలన పాటించాలని, డ్రైవర్ నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. బస్సులకు అన్ని డాక్యుమెంట్లు విధిగా ఉండాలని, వాహనం మంచి కండిషన్ లో ఉండాలని, ఈ నియమాలను ఎవరు ఉల్లంఘించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణభద్రత, మనందరి బాధ్యతని అందరికీ గుర్తు చేశారు. తాగి ఎట్టి పరిస్థితులలో వాహనం నడపరాదని, నడిపితే వారిని పట్టుబడి చేసి జైలుకు పంపడంతో పాటు, వాహనం సీజ్ చేయడం ఖాయమని హెచ్చరించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ, పరధ్యానంతో వాహనం నడిపితే తప్పనిసరిగా ప్రమాదాలు అవుతాయని, జరిగే అనర్థాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీడియో, ఆడియో ద్వారా అవగాహన కల్పిస్తూ, అనంతరం డ్రైవర్లతో కలిసి రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో నల్గొండ నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాఘవరావు, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, టూ టూన్ ఎస్సై సైదులు, జయకర్, నల్గొండ రూరల్ ఎస్సై సైదాబాబు, ప్రైవేటు పాఠశాలల యజమానులు, డ్రైవర్లు సుమారు 150 మంది వరకు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పరకాల లక్ష్మమ్మ అనారోగ్య కారణాలతో బాధపడుతూ మరణించడం జరిగింది. చాలా నిరుపేద కుటుంబం సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత వేలిమినేటి జంగారెడ్డి 5’000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్స్ దొరికితే.. సమాచారం ఇవ్వండి..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఆర్కతల గ్రామాన్ని చెందిన కొత్తగాడి ప్రసన్న తండ్రి మధుకర్ అనే బాలిక ఈ నేల 10 తేదీన తను చదువుకున్న సర్టిఫికెట్స్ తో నవాబ్ పేట్ నుండి వికారాబాద్ బసులో వెళ్తు మర్చిపోయింది. కళాశాలకు వెళ్లి చూసుకోగా బస్సులో మర్చిపోయానని తెలుసుకొని తను వచ్చిన బసు అధికారులకు అడగగా కానపడలేదని బస్సుల్లో లేవని వారు తెలిపారని ఆ బాలిక ఆవేదన వ్యక్తం చేసింది. తన సర్టిఫికెట్స్ పలు విధాలుగా వెతికిన దొరకాక పోవడంతో నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ నందు నా పదవతరగతి మార్కుల మెమో పోయిందని పిర్యాదు చేసినట్లు .ఎవ్వరికైనా తన విద్య అర్హత సర్టిఫికెట్స్ దొరికితే నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్లో లేదా ఈ నెంబర్స్ కి 9652533541 / 7995202638 కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు.

# బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా కదిలిన వామపక్షాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్ లో భాగంగా బాలాపూర్ మండలం కేంద్రంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల కేంద్రంలో బీసీ బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్షా పార్టీల నాయకులు గోరెంకల నర్సింహా, చంద్రశేఖర్ రెడ్డి, యాదయ్య, బిమేష్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వమే అడ్డుకుంటుందని విమర్శించారు. బిసిల పట్ల బిజెపి కేంద్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా ఉందని ప్రజలను అయోమయానికి గురి చేయడానికి నేటి బంద్ లో బిజెపి పాల్గొనడం కూడా విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీలు కేంద్రంతో మాట్లాడి బీసీ రిజర్వేషన్లు సాధించాలని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం పై పోరాటం చేయడానికి రాష్ట్రము లోని అన్ని పార్టీలను బిసి సంఘాలను ప్రజా సంఘాల కలిపి అఖిల పక్షం వేసి పోరాడాలని అన్నారు. లేకపోతే భవిష్యత్తులో జరిగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఉద్యమాలని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు సిపిఎం మండల నాయకులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, ప్రకాష్ రెడ్డి, బాలాపూర్ మండల్ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి యాదమ్మ యాదవ్, రెడ్యా నాయక్, కండ్లపల్లి నరేందర్, శ్రీను నాయక్, శత్రునాయక్, యాదగిరి చారి, ధనుంజయ, మల్లికార్జున్, సత్యం, విజయ్, జగన్, బన్నీ, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.





## బిసి బంధుకు అందరి మద్దతు.

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర వ్యాప్తంగా బిసి రిజర్వేషన్ లపై పోరు నడుస్తున్న విషయం అందరికి తెలిసినదే..బిసిలకు అన్యాయం జరుగుతుందన్న నేపథ్యంలో, రాష్ట్ర బంద్ కు అన్ని పార్టీల నేతలు మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో మాల్ పట్టణ బంద్ ను, టిటిడిపి పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మద్దతుగా నిలిచారు. బిసి రిజర్వేషన్ లను పెంచాలని జరుగుతున్న, రాష్ట్ర వ్యాప్త బంధుకు అందరూ మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ పొట్లబత్తుల విజయ్ కుమార్, సిద్దగోని నరసింహులు, ఉప్పల రమేష్, ఏదుల బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, ఊర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వినీ నర్సింగ్ స్కూల్ బిల్డింగ్ ఘనంగా ప్రారంభం



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం నగరంలోని అశ్వినీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కొత్త భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. మా గాడ్‌ఫాదర్ శ్రీ శ్రీ గంది అప్పారావు గారి ఆశీస్సులతో ఈ నర్సింగ్ స్కూల్ స్థాపించబడింది. పచ్చని చెట్ల నడుమ కేరళ వాతావరణాన్ని తలపించేలా నిర్మించిన ఈ భవనం విశాలమైన వసతులతో, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయబడింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం మతకాల చలపతిరావు శైలజ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ మతకాల అపర్ణ మరియు డాక్టర్ హరికృష్ణ చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చంద్రకాని గట్టయ్య గారి సహకారం విశేషమని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఈ నర్సింగ్ స్కూల్ బాధ్యతలను మతకాల శైలజ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు గారు, ఎడుదుల శంకర్ గారు, మొరివేమకల కోటయ్య గారు, తోట వెంకన్న గారు, టిప్పర్తి నరసింహరావు గారు, మనుపాటి వెంకటకృష్ణ గారు, ప్రభాకర్ నాయుడు (బీజేపీ పార్టీ టౌన్ సెక్రటరీ), చింతల నాగభూషణం గారు పాల్గొన్నారు

### బీసీ జేఏసీ పిలుపు మేరకు వారికి మద్దతుగా ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై నిరసన

**బాలానగర్, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రంలోని బీసీలకు మద్దతుగా 42శాతం రిజర్వేషన్ కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ విఫలమైనని ఈ మేరకు బాలానగర్ లో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు వారికి మద్దతు తెలుపుతూ శనివారం టీఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లోని కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయల్దేరి బాలానగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర బంద్ కు దూదేకుల సంఘం పూర్తి మద్దతు

**42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు ఇవ్వాల్సిందే**

**నూర్బాషా /దూదేకుల ముస్లిం మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా**




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ లకు 42% శాతం రిజర్వేషన్ సాధనకై జరిగిన బంద్ కు నూర్బాషా / దూదేకుల ముస్లిం మైనారిటీ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.దూదేకుల నూర్బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యకుడు షేక్ సయ్యద్ బాషా ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్ పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా మాట్లాడుతూ దూదేకుల కులం బీసీ-బి నందు ఉన్నది. రిజర్వేషన్ నందు మనం కూడా భాగస్వామ్యం కాబట్టి బంద్ నిర్వహించాం.బీజేపీ నాయకుడు బండి సంజయ్ కేంద్ర లో సపోర్ట్ చేస్తాం అంటున్నారు.బీజేపీ పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తుందన్నారు. దూదేకుల ముస్లిం అందరం ఇస్లాం పద్దతులను ఆచరిస్తున్నాము ముస్లింల బీసీ లకు 42% రిజర్వేషన్ ను మీరు ఆపాలని చూస్తే ముస్లింలు అందరం కలిసి కట్టుగా బీజేపీ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను అడ్డుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళాధ్యక్షురాలు షేక్ జానీ బేగం ఉపాధ్యక్షులు షేక్ సఖినాబి జిల్లా అధ్యక్షులు షేక్ రహింపాషా నగర ప్రధాన కార్యదరిశ షేక్ సైదా హుస్సేన్ సీనియర్ నాయులు షేక్ సైదులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరి షేక్ దర్గాగి సాహెబ్ మస్తాన్ షేక్ షరిఫ్ షేక్ సైదులు ముదిగొండ షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

# కొట్లాడేది స్థానిక సంస్థల రిజర్వేషన్ మీద కాదు అసెంబ్లీ సంస్థ రిజర్వేషన్ మీద బాలు కత్తుల



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్):** బీసీ బంద్ బలమైందే బీసీ ఉద్యమం న్యాయమైందే కానీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉపాధి పరంగా కొట్లాడాలి అన్నిట్లల్లో మనకు దక్కవలసిన హక్కులు మన చెందవలసిన వాటా కోసం బరాబర్ కొట్లాడాలి ఇంకా ఉధృతం చేయాలి బీసీ ఉద్యమం ఈనాటిది ఏమి కాదు కొత్తది అంతకన్నా కాదు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోని ఉద్యమం ఊపిరి పోసుకుంది ఈనాడు స్థానిక సంస్థల నగరలో భాగంగా 42% రిజర్వేషన్ ఊపందుకుంది కానీ ఒక్క రాజకీయ పరంగానే కొట్లాడితే ఒరిగేదేమీ లేదు అది కూడా స్థానిక సంస్థల మీద కొట్లాడితే గద్దెనెక్కి రాజ్యాన్ని ఏలేది కాదు అసెంబ్లీ సంస్థల సీట్ల మీద పోరాడుతూనే కదా రాజ్యాన్ని ఏలేది అధికారాన్ని చేతబట్టేది అన విషయం మర్చిపోవద్దు వెనక్కి తగ్గొద్దు విశ్రాంతి అవ్వద్దు నేటి బీసీ బందుకు అన్ని ప్రజా సంఘాలు,రాజకీయ నేతలు,అన్ని వర్గాలు మద్దతు ఇవ్వవలిసిందే స్థానిక సంస్థల రిజర్వేషన్ సాధించవలిసిందే.. అన్ని పార్టీలకు అతీతంగా, రాజకీయ నేతలు కదిలారు, అన్ని సబండ వర్గాల జాతులు నడుం బిగించారు కానీ అందరి శాఖహారులే రొయ్యల ముల్లు ఎదబాయే అనేదే దాలర్ల కృష్ణన్.. ఇంతకు బీసీ బంద్ ఎవరి మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీదనా..! కేంద్ర ప్రభుత్వం మీదనా..!! లేకుంటే ఇన్నాళ్లు కళ్ళు మూసుకొని మౌనంగా చోద్యం చూస్తున్న 50% ఉన్న బీసీ బిడ్డల మీదనా..! ఎవరి మీద ప్రకటించుకోవాలి అవును మరి 52 ఏండ్లుగా ఒక పార్టీ ఏలింది 16 ఏండ్లుగా ఒక పార్టీ ఏలుతుంది మరి ఇన్ని ఏండ్లుగా ఏం జరుగుతుంది అణిచివేతకు గురైంది ఎవరు, బానిసలుగా బతుకుతుంది ఎవరు,చిన్నచిన్న ఆనందానికి పొంగి పోయారా అల్ప సంతోషానికి సంబరపడ్డారా సఖ్యత కోల్పోయి సత్సిల పడ్డారా ఐక్యత లోపించి ఆగమాగం అయ్యారా ఇంకా ఎన్నాళ్లు ఇంకా ఎన్నేళ్లు ఇంకా ఎవరి మీద యుద్ధం ప్రకటించాలి, ఇంకా ఎవరి మీద తిరుగుబాటు సంసాయించాలి కుల గణన చేసిన జనాభా ప్రతిపాదన తీసిన మా హక్కులు మాకు రావాల్సిందే మా వాట మాకు కేటాయించావాల్సిందే అంతేగాని గొంతెమ్మ కోరికలు కోరట్లేదు కదా చిత్తశుద్ధి మీకుంటే దాగుడుమూతలు ఆపి 42%రిజర్వేషన్ అమలు చేయండి ఇదే ప్రతిపాదన అసెంబ్లీ ఎమ్మెల్యేలకు కూడా వర్తింపచేసి చరిత్రపుటల్లో ఘనత దక్కించుకోండి


# బాలానగర్ ఏసిపి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో వాహనాల తనిఖీ

- చట్ట విరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికే వాహనాల తనిఖీలు
- అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాం
- ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ వెంకటేశం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** చట్టవ్యతిరిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో అవుట్ పోస్ట్ సమీపంలో బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి పర్యవేక్షణలో, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సిఐ వెంకటేశం మాట్లాడుతూ వాహనాలను తనిఖీ చేసి, వాహన యాజమానులు వాహనానికి సంబంధించిన సరైన పత్రాలతో పాటు, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు లేని వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. ప్రజల భద్రతను నిర్ధారించడానికి, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి ఈ వాహనాల తనికి కార్యక్రమాన్ని చెప్పటినట్టు అన్నారు. ఈ వాహనాల తనకి ద్వారా పాత నేరస్తులను గుర్తించటం, మద్యం, మాదకద్రవ్యాలు, అక్రమ నగదు బదిలీ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచటం, అంతేకాక మాదకద్రవ్యాలు సేవించిన వారిని గుర్తించడం. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే తగిన చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



పిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. నియోజవర్గానికి చెందిన పార్టీ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శు క్రవారం రాత్రి కేపీహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగ ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాము కట్టుబడి ఉన్నామన్నారు. బీసీ బంధుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

# బీసీలకు జరిగిన అన్యాయానికి బీజేపీ నైతిక బాధ్యత వహించాలి

**హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్**

**సీపీఐ, కాంగ్రెస్, జనసేన, ఏం.ఆర్.పి.ఎస్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్ విజయవంతం**

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** బీసీలకు జరిగిన అన్యాయానికి బీజేపీ నైతిక బాధ్యత వహించాలని హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ అన్నారు. వివేకానంద నగర్, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిల లో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, బి.సి. హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుబత్తి ప్రవీణ్ అధ్యక్షత న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బి.సి రిజర్వేషన్ కోసం మద్దతుగా పలువురు నాయకులు బంద్ ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణలో అధికారం లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 33 % ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్ను 27% తగ్గించి బీసీలకు ద్రోహం చేసిన ఘనత వహించిన పార్టీగా అవతరించిందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించి శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆ బిల్లును తొక్కి పెట్టి బీసీలకు తీరని ద్రోహం చేశారని తెలిపారు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పు వల్ల బీసీలకు మరింత అన్యాయం జరిగిందని, 50% ఎన్నికలు నిర్వహించవచ్చని, 10% ఈడబ్ల్యూ ఎస్ అమలు అంటూ బీజేపీ ద్వంద్వ వైఖరిని కనబర్చడం సిగ్గు చేటు అన్నారు. సామాజిక ఉద్యమంగా బీసీ రిజర్వేషన్లను సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, చందు, బీసీ మహాసభ రాష్ట్ర కార్యదర్శి భక్తుల రామ్ నర్సయ్య, రాష్ట్ర కోశాధికారి చింతల గారి వెంకటస్వామి, పంతుల మల్లయ్య, యాదగిరి, అంతుల సాయికుమార్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బిక్షపతి నాయి, నారాయణాయ నాయి, మండల కార్యదర్శి కుమ్మరి స్వామి, బి.సి మహా సభ రాష్ట్ర అధ్యక్షులు సంజీవ, ఓబీసీ జాతీయ నాయకులు ఐలయ్య, జనార్దన్, పల్లె దత్తాత్రేయ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్, కాంగ్రెస్ 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, పద్మశాలి సంఘం నాయకులు మాయకోటి ప్రభాకర్, బోడ రాజు, సోమయ్య, విశ్వకర్మ సంఘం నాయకులు బ్రహ్మానంద చారి, సాగర సంఘం అధ్యక్షులు రామకృష్ణ సాగర్ ఆధ్వర్యంలో సంఘసభ్యులు, ఏం.ఆర్.పి.ఎస్ నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట, బాబు, మైనారటీ నాయకులు సయ్యద్ రషీద్, గోర్ మియా, గొల్ల కుర్మ యాదవ సంఘం నాయకులు చిగురు వెంకటేష్, వీర స్వామి, బి.సి.సంక్షేమ సమితి నాయకులు దొంగ్లి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి రజిత, బాలబోయిన లలిత, కొత్వాల్ సంతోష్, జ్యోతి, దొంగ్లి వేణువర్ధన్, ఈశ్వర్, పిల్లి శ్రీనివాస్, హరినాథ్, వెంకటస్వామి సాగర్, శివసాగర్ , సహదేవరెడ్డి వందలాది మంది పాల్గొని విజయవంతం చేశారు.






# ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం డివిజన్లోని ప్రతి బూతులో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు గడపగడపకు చేరేలా వివరించాలని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు చేసిన మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి రాబోయే ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ లో మెజారిటీ ఓట్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు బూతు లెవల్లో దొంగ ఓట్లు నమోదు చేసుకున్న వాటిని బిఆర్ఎస్ నేతలు పట్టుకుని ఎలక్షన్ కమిటీ కూడా ఫిర్యాదు చేశారని, కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో కృషి చేసి బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సంజీవ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసే వరకు పోరాడుతాం

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణా బీసీ జేఏసి ఇచ్చిన తెలంగాణా బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ ల బీసీ జేఏసి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ వద్ద గల నేషనల్ హైవే ను దిగబందించడం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నా బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నా మౌనంగా ఉన్నామని అన్నారు. 42% బిసి రిజర్వేషన్లను అమలు చెయ్యకపోతే తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాబోతోంది, బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా న్యాయపరమైన చిక్కులు తెంచి అమలయ్యే విధంగా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించాలని అన్నారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధి తో పనిచేయాలని మేము డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, ఏకాంత్ గౌడ్, జిల్లా గణేష్, శివశంకర్ నేత,తెల్ల హరికృష్ణ, వంశీ కృష్ణ, నామాల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర, రేపన రాజు, లక్ష్మణ్ , సాయి, అరుణ్, లాలన్, తిరునగరి శ్రీనివాస్, రాందాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## రాష్టంలో 42శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించి ఆమోదించేవరకు పోరాటం చేస్తాం.

**బాలానగర్, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 42% బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఫతేనగర్ లో బీఆర్ఎస్ నేతలు శనివారం సమ్మె నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు, 118వ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ "బీసీల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటిలాగే ముందుండి పోరాడుతోందని, 42% రిజర్వేషన్ బీసీల న్యాయహక్కు అని ఎవరి కరుణ లేదా ఉపకారం కాదనీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులను త్యాగం చేస్తూ, రాజకీయ స్వలాభాల కోసం ఆటలాడుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి, ఇప్పుడు బీసీలను మోసం చేయడం ఘోర అన్యాయమని, బీఆర్ఎస్ పార్టీ మాత్రం బీసీల పక్షాన బలంగా నిలబడి, వారి న్యాయ సాధనకు కట్టుబడి ఉందని" అంతేకాకుండా ఆయన తెలిపారు."బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని, మోసపూరిత కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా ఒకే వేదికపై నిలబడి, తమ హక్కుల కోసం గొంతెత్తాలన్నారు. "ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూతాడి రాములు, కంచి సీనియర్ నేత బిక్షపతి నేత, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారితో భేటీ అయిన జిల్లా కలెక్టర్, ఎస్.పి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్పర్సన్ గౌరవనీయులు శ్రీ సి.హెచ్.రమేష్ బాబు గారితో జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గారు, ఎస్.పి. కిరణ్ కారే గారు శనివారం భేటీ అయ్యారు. అండర్ ట్రయల్ ప్రిసెనెర్లు మరియు ఇతర అంశాలపై సమీక్షించారు. న్యాయ, పరిపాలన మరియు రక్షణ పరమైన అంశాలపై కలెక్టర్, ఎస్. పి. లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్ గారు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల గారు, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ గారు, సి.ఐ. నరేష్ కుమార్, స్పెషల్ పి. పి. ఎన్.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

**బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)**

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ, బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్ అన్నారు. తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా కేపీహెచ్ బీ రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. "తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్‌లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్




సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నామాల శ్రీధర్, శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్, భాస్కర్ చారి, నరసింహ, శంకర్, గోపీకురుమ, చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్, నాగరాజు, ప్రవీణ్, హేమంత్, నవీన్, మహేందర్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లు కావాలి వేసిన తర్వాత పాడు చేయాలి...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం బాపు నగర్ లో 20 రోజుల క్రితమే వేసిన రోడ్లో స్థానికులు నిర్మిస్తున్న అక్రమ భవనాలు వల్ల అల్లకల్లోలం అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇష్టం సారంగా భవనాలు నిర్మిస్తున్న యజమానులు రోడ్డుపై, కంకర ఇసుక వేసి భ్రష్టు పట్టిస్తున్నారని అక్కడున్న స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం సమయంలో పాఠశాలకి కళాశాలకి ఉద్యోగాలకి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాళ్ళ భాషలో వ్యక్తం చేశారు. బాపునగర్ లో ఉన్న నాయకులు, వార్డ్ మెంబర్లు కొద్దిగా దీన్ని గమనించి తక్షణమే సమస్యకు పరిష్కారం చేయాలని వారు కోరారు. ఇకనైనా ఇటువంటి దుస్థితి మళ్లీ రాకూడదని వారు నిర్మిస్తున్న నిర్మాణం వల్ల రోడ్డు రోడ్లు డ్యామేజ్ అవ్వడం ఏ మాత్రం సరికాదు అని వాళ్ళు వాపోతున్నారు. ఇకనైనా ఈ సమస్యపై ఉన్నత అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు దృష్టి పెట్టి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బీసీ లకు 42% రిజర్వేషన్స్ రాష్ట్రపతి ఆమోదించాలని చేసిన తెలంగాణ రాష్ట్ర బంద్ విజవంతం

**వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజశేఖర్, పి. కృష్ణ**

**బాలానగర్, అక్టోబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ వై జంక్షన్ లో అఖిల పక్షం పార్టీల ఆధ్వర్యంలో శనివారం రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలు సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సీపీఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. కృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని అఖిలపక్షాల పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో వామపక్ష పార్టీలు పాల్గొన్నామని, నేటి బందు బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీలపై కక్షపూరితంగా వ్యవహ రిస్తున్నందుకు ఈ బంధుని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీజేపీ దొంగ వైఖరి తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. అణగారిన బీసీ వర్గాలు రాజకీయంలో ఉండకుండా బ్రాహ్మణ ఆధిపత్య భావజాలం కలిగిన బీజేపీ పార్టీ చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన బీజేపీ 8 మంది ఎంపీలు కేంద్రంతో పోరాడి బీసీలకు 42% రిజర్వేషన్లను ఆర్టికల్ 13(బి) షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నారని, లేనిపక్షంలో దేశంలోని అఖిలపక్ష పార్టీలన్నిటినీ బీసీ సంఘాలను, సామాజిక సంఘాలను ఐక్యం చేసి బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, బాలానగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ. విజయ, ధర్మారావు, రాము, కృష్ణా నాయక్, శ్రీధర్, సీపీఐ పార్టీ నాయకులు మనోచారి, నర్సింహా, రాములు, ఉమారాణి, చంద్రమ్మ, పాండు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

